క్లుప్తంగా

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం


జెండా ఆవిష్కరిస్తున్న సమ్మయ్య

శంకరపట్నం: మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య అంబేడ్కర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటివరకు కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తున్న ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులు సంఘటితంగా పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎండీ బాదుల్లా, ఓబుల్‌రెడ్డి, రవి, రాజు, కొమురయ్య, కార్మికులు సహానాబేగం, పద్మ, సుష్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వీణవంక: మండలంలోని కోర్కల్ గ్రామానికి చెందిన సంపత్ యాదవ్ ఇటీవల మృతిచెందాడు. వీణవంకకు చెందిన ట్యూరిటో, యూఎస్‌టీపీ సీఈవో పాడి ఉదయానందన్‌రెడ్డి రూ.ఐదువేలు అనుచరుల ద్వారా మంగళవారం మృతుడి కుటుంబీకులకు అందించారు. కార్యక్రమంలో సమ్మయ్య, దాసారపు లోకేశ్, వంశీకృష్ణ, చిన్నాల శ్రీకాంత్, సంతోష్, అఖిల, నరేశ్, ఓదెలు ఉన్నారు.

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

వీణవంక: మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ప్రజలతో ఎన్నికైన నాయకులపై ఇలాంటి హేయమైన భౌతిక దాడులకు దిగడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత దురుద్దేశాలుంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని, నిందుతుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన కౌశిక్‌రెడ్డి

వీణవంక: మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నీల కుమార్, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత, ఉపసర్పంచ్ ఓరెం భానుచందర్, మొండయ్య, యాసిన్, ఓరెం మధు, ఓరెం క్రాంతి, శ్రీకాంత్, సంపత్, నీల పున్నంచందర్, రాజు, సజ్జు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి


కొనుగోలు కేంద్రాల వద్ద సీపీఐ నాయకులు

గన్నేరువరం: కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖ అధికారులు వెంటనే ప్రారంభించాలని సీపీఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను నాయకులతో కలిసి సందర్శించారు. 15 రోజులుగా రైతులు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టుకున్నారని, ధాన్యం విక్రయానికి పడిగాపులు కాస్తున్నారని వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, నాయకులు బోయిని మల్లయ్య, కూన మల్లయ్య పబ్బతి సాగర్‌రెడ్డి, ములుగురి ఆంజనేయులు, చింతల మునీందర్‌రెడ్డి, తాటికొండ కనకయ్య, ముచ్చ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంత..



రామడుగు: మండలంలోని వెదిర గ్రామ శివారులో కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనాదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణం గుంతను పూడ్చాని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

తక్కువ ధరకే అమ్మేస్తున్నారు..

- గ్రామాల్లో ధాన్యం రాశులతో కల్లాలు కళకళ
- ప్రారంభం కానీ కొనుగోళ్లు, జాడలేని మిల్లుల అలాట్
- కేంద్రాలకు చేరని గన్నీ సంచులు
- వేచి చూడలేక దళారులకే పంటను విక్రయిస్తున్న రైతులు


మానకొండూర్ కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం

మానకొండూర్: ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన వరి చేతికందింది. పదిహేను రోజులుగా వరికోతలు జోరుగా సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లవెంట, కొనుగోలు కేంద్రాలను ధాన్యం ముంచెత్తింది. ఎటు చూసిన ధాన్యం రాశులే. కానీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా ఇప్పుడిప్పుడే నిర్వాహకులు సన్నద్ధమవుతున్నారు. ధాన్యం కొనుగోలు చేస్తే ఏ మిల్లులకు తరలించాలి, మిల్లు అలాట్ కాలేదని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గన్నీ సంచులు కూడా ఇప్పుడిప్పుడే సెంటర్లకు చేరుకుంటున్నాయని, ఇలాంటి సమయంలో కొనుగోళ్లు ఏలా చేసేదని నిర్వాహకులు వాపోతుండగా, రైతులు కేంద్రాలు ప్రారంభమయ్యేదాక వేచి చూడలేక దళారులకు విక్రయిస్తూ పని ముగించుకుంటున్నారు.

ముందే చేతికందిన పంట

అనుకున్న సమయానికంటే ముందే ధాన్యం చేతికందడంతో రైతులు సంతోషపడుతుండగా, కొనుగోలు కేంద్రాల ప్రారంభంకాకపోవడంతో రైతులు దళారుల వైపే మొగ్గు చూపుతున్నారు. మండలంలో ఏటా రెండు లక్షల యాభైవేల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుండగా 21 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించేవారు. కానీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల జాడేలేదు. మిల్లుల అలాట్ సైతం కాలేదని, ధాన్యం ఏ మిల్లుకు తరలించాలని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నాళ్లు శ్రమపడాలని..

కొనుగోలు కేంద్రాల ఆలస్యం, ఖర్చుల లెక్కలు వేసుకుంటూ రైతులు కోతల అనంతరం నేరుగా దళారులకు ధాన్యం అమ్ముకుంటున్నారు. కల్లాల్లో, రహదారుల వెంట ఎన్నాళ్లు ఆరబోసుకొని ఉండాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరదాల కిరాయి పెరగడంతో ఆర్థికంగా నష్టపోతామని, అలాగే వర్షం వస్తే ధాన్యం తడిసి ఇబ్బందుల పాలవుతామని, పొలాల్లో వరి నేలవాలి మొలకలు వచ్చే అవకాశం ఉంటుందని, కల్లాల్లో పోసిన ధాన్యం కుప్పల దగ్గర ఎన్నాళ్లు శ్రమపడాలని ధర తక్కువైన సరేనంటూ వ్యాపారులకే పంటను అమ్ముకుంటున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు పంటను కోసిన అనంతరం క్వింటాల్‌కు రూ.18,00 చొప్పన విక్రయిస్తున్నారు. ఆరబోసిన ధాన్యం రూ.రెండువేల నుంచి రూ.2,100 చెల్లించి దళారులు కొనుగోలు చేస్తున్నారు.

నాణ్యమైన విద్యాబోధనతో ఉత్తమ ఫలితాలు

- డీఈఓ జనార్దన్‌రావు


మాట్లాడుతున్న డీఈఓ జనార్దన్‌రావు

చిగురుమామిడి: నాణ్యమైన విద్యాబోధనతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని డీఈవో సీహెచ్ జనార్దన్‌రావు అన్నారు. బొమ్మనపల్లి జెడ్పీపాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీచర్ల హాజరు పట్టికను పరిశీలించి సమయపాలన పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. మొదటి త్రైమాసిక పరీక్షలు ఎలా నిర్వహించారని ఇన్‌చార్జి హెచ్‌ఎం జ్యోత్స్నను అడిగారు.

23 మంది బైండోవర్

వీణవంక: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 23 మందిని తహసీల్దార్ తిర్మల్‌రావు ఎదుట బైండోవర్ చేశామని ఎస్సై ఆసీఫ్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ముందస్తుగా బైండోవర్ చేశామని వివరించారు.

కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


ప్రచారంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి: అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న స్థానికుడిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్టు, చాకుంట, కొలిమికుంట గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో రూపకల్పన జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా పథకాలు అమలు చేస్తున్నామని, నెర్రలు వారిన నేలలు పచ్చగా మారాయన్నారు. మూడో సారి సీఎం కేసీఆర్‌కే ప్రజలు పట్టం కడతారని సర్వేల్లో తేలడంతో ప్రతిపక్షాలు హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. పట్టణంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ నివాసంలో మాట్లాడారు. మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నామని, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. పోలీసులు బీఆర్ఎస్ అభ్యర్థులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్, జెడ్పీటీసీ సౌజన్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, లోక రాజేశ్వర్ రెడ్డి, ఇప్పనపల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారు

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న రసమయి

మానకొండూర్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందలేదని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. అన్నారం, లలితాపూర్, దేవంపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వాల హయాంలో తాగు, సాగు, విద్యుత్, విద్య, వైద్యం కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రసమయి ప్రతి గ్రామంలో కమ్యూనిటీ, మహిళా సంఘం భవనాలు నిర్మించారని, పనిచేసే ఎమ్మెల్యేకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమలో జెడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచులు కిషన్, కొండయ్య, రమ, ఎంపీటీసీలు రాజనర్సు, జానకీ, ఉపసర్పంచ్ మహేందర్, అన్నారం గ్రామ అధ్యక్షుడు పడకంటి వీరేశం, పురం అనిల్, రాయికంటి కిరణ్, బోయిని వెంకటేశ్ పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని ముత్తారంలో ఎమ్మెల్యేకు నిరసన సెగ తగిలింది. బీసీబంధు, ఇళ్లు, దళితబంధు రాలేదని కొందమంది నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు సముదాయించినా శాంతించలేదు. కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు తీసువోవాలన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక


పార్టీలో చేరిన నాయకులతో బండ శ్రీనివాస్

హుజూరాబాద్: పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సింగాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా పార్టీ కుండవా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో కుమార్, అశోక్, రాకేశ్, పెద్దవేన అశోక్, రవి, వీర స్వామి ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రవీందర్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి బీఎస్పీతోనే సాధ్యం


పారువెల్లలో నిషాని రామచంద్రం ప్రచారం

గన్నేరువరం: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి బీఎస్పీతోనే సాధ్యమని పార్టీ మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి నిషాని రామచంద్రం అన్నారు. పారువెల్ల, చాకలివానిపల్లె గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పారువెల్ల శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి రాజమల్లు, మహిళ కన్వీనర్ సుమలత, కో కన్వీనర్ ప్రమీలా, మండల అధ్యక్షుడు ఎల్లయ్య, రమేశ్, భూమయ్య పాల్గొన్నారు.

జమ్మికుంట: బహుజన రాజ్యం కోసం ప్రజలు తీర్పు ఇస్తారని బీఎస్పీ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె ప్రశాంత్‌గౌడ్ అన్నారు. పట్టణంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. హుజూరాబాద్ గడ్డపై బహుజన బిడ్డను అక్కున చేర్చుకుంటారని పేర్కొన్నారు. నాయకులు రామస్వామి, మొగిళి, సమ్మయ్య, కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.


పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రశాంత్‌గౌడ్

● డీజే ఆటో సీజ్

శంకరపట్నం: మండలంలోని అర్కండ్లలో అధికార పార్టీ డీజే ఆటోను సీఐ సంతోష్, ఎస్సై లక్ష్మారెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. డీజేకు అనుమతి లేదని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాలతో సీజ్ చేశామని తెలిపారు.

● కేసు నమోదు

శంకరపట్నం: గొర్రెల దొంగతనంపై కేసు నమోదు చేశామని ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపారు. కేశవపట్నం గ్రామానికి వారం రోజుల క్రితం పాలమూరుకు చెందిన గొర్రెల మందలు వచ్చాయి. 15 గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని గొర్రెల కాపరుల ఫిర్యాదుతో మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

హుజూరాబాద్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్ అన్నారు. సింగాపూర్ గ్రామంలోని స్వగృహంలో వీణవంక మండలం జంగంపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ప్రణవ్‌ను కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సన్మానించారు. సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మధు, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పాపిరెడ్డితో పాటు పలువురు వొడితెల ప్రణవ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ప్రణవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంకన్న, నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, నాయకులు సుంకరి రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి నివాళి


జమ్మికుంట: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆమె చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొట్టె ప్రభుదాస్, నాయకులు పోతుల శ్రీనివాస్, శంకర్, చిలేరు రాజమౌళి, గర్రెపు మురళి, లింగారావు, చిన్నింటి నాగేంద్ర, జి. సమ్మయ్య, ప్రవీణ్, మనోజ్ రెడ్డి, కుమార్, లక్ష్మయ్య, లోకిని అంజి, సాయి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు స్వామిరెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు సొల్లు బాబు, కొల్లూరి కిరణ్‌కుమార్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అప్సర్, కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, జిల్లా ఉపాధ్యక్షురాలు ఏలేటి సుశీల, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షులు ఎర్ర రవీందర్, నాయకులు తదితరులు ఉన్నారు.

సైదాపూర్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు. దేశ ప్రధానిగా చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, గుండారపు శ్రీనివాస్, సామ ప్రసాద్, ఎంపీటీసీలు చాంద్ పాషా, లంకదాసరి అరుణమల్లయ్య, దొనకొండ సురేందర్‌రెడ్డి, ఎర్రల శ్రీనివాస్, రాజ్‌కుమార్, రాజు, వెంకటేశం, సందీప్, స్వామి, యాదగిరి, తిరుపతి, రవి ఉన్నారు.

ఇల్లందకుంట: ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ప్రణవ్ అన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. అనంతరం మండలంలోని రాచపల్లి, శ్రీరాములపల్లె గ్రామాలకు చెందిన యువకులు కాంగ్రెస్‌లో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలె రామారావు, అధ్యక్షురాలు కోడం రమ, ఉపసర్పంచ్ దంసాని తిరుపతి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, వంగ రామకృష్ణ, కనుమల్ల సంపత్, కనుమల్ల రామకృష్ణ పాల్గొన్నారు.


ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న వొడితెల ప్రణవ్‌బాబు

చిగురుమామిడిలో అభివృద్ధి శూన్యం


మాట్లాడుతున్న సదన్‌మహరాజ్

చిగురుమామిడి: చిగురుమామిడి మండలంలో అభివృద్ధి శూన్యమని ధర్మ సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సదన్ మహరాజ్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఇందుర్తి నియోజకవర్గ కేంద్రంగా ఉన్నప్పుడు నలభైఏళ్లు కమ్యూనిస్టులు ఏలినప్పటికీ నాయకత్వం అగ్రకులాల కబంధహస్తాల్లో ఉండటంతో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రస్తుతం హుస్నాబాద్ నియోజకవర్గంపై కరణం, రెడ్డి, దొరలు ఆధిపత్యం చెలాయిస్తూ వస్తున్నారన్నారు. ఆదిపత్యాన్ని అణచివేయడానికే డీఎస్పీ ఎన్నికల బరిలో నిలిచిందన్నారు. సమావేశంలో హుస్నాబాద్ ఎన్నికల ఇన్‌చార్జి తాళ్ల నరేశ్, ప్రోగ్రామ్ ఇన్‌చార్జి సతీశ్, నాయకులు ఎల్లన్న, అందె సాగర్, హరీశ్, అనిల్, అమృత్, వెంకటేశ్ తదితరులున్నారు.

బొడిగె శోభ ఇంటింటి ప్రచారం

రామడుగు: మండలంలోని రాంచెంద్రాపూర్‌తో పాటు వివిధ గ్రామాల్లో బీజేపీ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి బొడిగె శోభ మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి, నాయకులు పొన్నం శ్రీనివాస్, ఎంపీటీసీ మోడీ రవీందర్, పలువురు పాల్గొన్నారు.

అవినీతిపాలన అంతమే కాంగ్రెస్ లక్ష్యం


పారువెల్లలో కవ్వంపల్లి ప్రచారం

గన్నేరువరం: బీఆర్ఎస్ అవినీతిపాలన అంతమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పార్టీ మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పారువెల్ల గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోసి గొగండి అన్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఫామ్‌హౌస్, విల్లాల్లో దర్జాగా ఉంటున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. పారువెల్ల గ్రామంలో ప్రధాన సమస్యలను ప్రభుత్వం విస్మరించిందని, గ్రామం నుంచి గన్నేరువరం వెళ్లడానికి ప్రధాన రహదారిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తామని, యువత, విద్యార్థుల విజ్ఞానం కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు హస్తం గుర్తుకు ప్రజలు ఓటు వేయాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ సంగు దేవయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ బద్దం రాంరెడ్డితోపాటు సుమారు 200 మంది కాంగ్రెస్‌లో చేరారు. కవ్వంపల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా దినోత్సం


ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సం నిర్వహించారు. కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. వల్లభాయ్ పటేల్ చరిత్ర విద్యార్థులకు వివరించారు. జాతీయ సమైక్యతను కాపాడాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి. శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు సీహెచ్.ప్రకాశ్‌రెడ్డి, వి.వినోద్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.సాయినాథ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న నిత్యజనగణమన కమిటీ సభ్యులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట ప్రధాన చౌరస్తాలో నిత్య జనగణమన కమిటీ ఆధ్వర్యంలో పటేల్ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎడవెల్లి మహిపాల్ రెడ్డి, సాయిలుగౌడ్, గుడి రాజిరెడ్డి, రవీందర్, నర్సింహ రెడ్డి, పాకాల రాములుగౌడ్, పలువురు పాల్గొన్నారు.